
TIMES OF VARTHA (16-09-2025)_times of varha main (13-2).qxd 9/16/2025 6:24 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ మంగళవారం, 16 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 49 పేజీలు 08 వెల : 6/-


## వక్ఫ్‌పై పాక్షిక స్టే

**న్యూఢిల్లీ :** అత్యంత కీలకమైన వక్ఫ్ సవరణల చ ట్టం 2025పై సుప్రీంకోర్టు సో మవారం తమ ఆ దేశాలతో కూడిన రూలింగ్ వెలువరించింది. చ ట్టంలోని కొన్ని ప్రధాన నిబంధనలపై స్టే విధించింది. అయితే మొత్తం చట్టాన్ని నిలిపివేయాలనే వాదనను తోసిపుచ్చింది. ప్రత్యేకించి వక్ఫ్ ఆస్తుల విషయంలో రూలింగ్ ప్రధానమైంది. దీని మేరకు ఆస్తులకు సంబంధించి నియుక్త అధికారి ఆస్తులపై నివేదిక ఇచ్చేంత వరకూ ఆయా ఆ స్తులు వక్ఫ్ ఆస్తులుగా చలామణిలోకి రావని తే ల్చిచెప్పారు.వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధత విష యంలో చాలా సానుకూలతలు ఉ న్నాయని, మొత్తం చట్టం నిలిపివేత కుదరని పని అని స్ప ష్టం చేశారు. అ త్యంత వివాదాస్పద అంశానికి సంబంధించి ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవా య్, న్యాయమూర్తి ఆగస్టీన్ జార్జి మసిహ్‌తో కూ డిన ధర్మాసనం సుదీర్ఘరీతిలో 128 పేజీల మ ధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. ఇక ఇప్పు డు చట్ట సవరణల్లో భాగంగా ఉన్న వక్ఫ్ బోర్డుల ఏర్పాటు అర్హత విషయంపై స్పష్టత ఇ చ్చింది. ఐదు సంవత్సరాలుగా ఇస్లామ్ మతాచారాలను పాటించే వారే వక్ఫ్ ఏ ర్పాటుకు అర్హులనే క్లా జ్‌ను నిలిపివేసింది. ఏ విషయంలో అయినా సం స్థల రా జ్యాంగబద్ధతకు ఎక్కువగా అనుకూలత ఉంటే , ఆ ప్రక్రియ విధించడం జరిగిందని, ఈ విధంగా తమ రూలింగ్ సమతూకత , సమానత పాటింపులను గుర్తించాలని తెలిపారు. వక్ఫ్ ఆస్తులకు సంబంధించి జిల్లాల కలెక్టర్ల నిర్ణయాధికారంపై స్టే వెలువరించారు. ఇక కేంద్రీయ వక్ఫ్‌బోర్డులో మొత్తం 20 మంది సభ్యులకుగాను నలుగురికి మించి ముస్లిమేతరులు ఉండకుండా చూడాలని స్పష్టం చేసింది. ఇక రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులలో మొత్తం 11 మంది సభ్యులలో ముగ్గురికి మించి ముస్లిమేతరులను తీసుకోరాదని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది ఎప్రిల్‌లో పార్లమెంట్‌లో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ఆమోదించిన కొద్ది గంటల వ్యవధిలోనే సుప్రీంకోర్టులో వరుసగా వందకుపైగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం తాజాగా మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. వక్ఫ్ ఆస్తులను ఏ విధంగా పరిగణనలోకి తీసుకోవాలనేది ఉత్తర్వుల్లో కోర్టు స్పష్టం చేసింది. నియుక్త అధికారి ఒకవేళ సంబంధిత ఆస్తులు ప్రభుత్వ ఆస్తులని తేల్చివేస్తే దీనికి సంబంధించి సదరు అధికారి రెవెన్యూ రికార్డులలో మార్పులు చేయాల్సి ఉంటుంది. తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. సంబంధిత ట్రిబ్యునల్ లేదా అధికారి సరైన నిర్ధారణ చేయనంత వరకూ వక్ఫ్ బోర్డు వారు ఎట్టి పరిస్థితుల్లోనూ అట్టి భూములను క్రయ విక్రయాలకు పెట్టరాదు, రెవెన్యూ రికార్డుల్లోకి చేర్చరాదు. బోర్డు రికార్డులను తారుమారు చేయరాదు.

మిగతా 8లో..



## ఫీజు చర్చలు సఫలం

- కాలేజీల నిరవధిక బంద్ విరమణ
- రూ.600 కోట్లు త్వరితగతిన విడుదల చేస్తాం
- మిగతా బకాయిలు ప్రతినెలా చెల్లిస్తాం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణ కోసం కమిటీ వేస్తాం : ఉప ముఖ్యమంత్రి భట్టి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలోని ప్రయివేటు కాలేజీ యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి తక్షణమే రూ.600 కోట్లు విడుదలకు ప్రభుత్వం అంగీకరించడంతో నిరవధిక బంద్‌ను విరమిస్తున్నట్లు కాలేజీ యాజమాన్యాలు ప్రకటించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలంటూ సోమవారం నుంచి కాలేజీ యాజమాన్యాలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిపారు. సోమవారం సాయంత్రం కూడా కొనసాగాయి. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ టోకెన్లకు సంబంధించిన నిధుల్లో రూ.600 కోట్లు త్వరితగతిన విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు. మిగతా బకాయిలు ప్రతినెలా చెల్లిస్తామని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణకు సంబంధించి ఉన్నతాధికారులు, కాలేజీ యాజమాన్యాలతో కలిపి కమిటీ వేయాలని నిర్ణయించామన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును ఆదేశించామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఉన్న అంశమని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి అనేక మంది మధ్యతరగతి కుటుంబాలు, పేదలు, బలహీనవర్గాల పిల్లలు చదువుతున్నారని వివరించారు. ఆర్థిక పరమైన భారం వారిపై పడకుండా చదివించాలనే ఆలోచనతో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. అంతే చిత్తశుద్ధితో ఇప్పుడు ఈ ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందన్నారు. ఆ దిశగానే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ముందుకుపోతున్నదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలం ఫీజురీయింబర్స్‌మెంట్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. కొన్నేండ్లు ఫీజు బకాయిలను చెల్లించలేదని అన్నారు. ఆ భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ సమస్యలను పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామని వివరించారు. రాష్ట్రంలో ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వానికి భారమైనా పరిష్కరిస్తామని చెప్పారు. కాలేజీల బంద్‌ను విరమించడానికి ముందుకొచ్చినందుకు యాజమాన్యాలకు ఆయన ధన్యవాదాలు ప్రకటించారు. విద్యాపరమైన అంశాలకు ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకోసం అందరి సహాయ సహకారాలను అందించాలని కోరారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ కష్టాలను అర్థం చేసుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో రూ.600కోట్లు ప్రభుత్వం విడుదల చేయ డం శుభసూచికం అని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టం హామీ లభించిన నేపథ్యంలో తాము తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తాము ఎప్పుడూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు.



## బండిపై కేటీఆర్ 10 కోట్ల పరువు నష్టం దావా..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
కేంద్రమంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. బండి సంజయ్‌తో పాటు పలు మీడియా సంస్థలు, సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపై హైదరాబాద్ సిటి సివిల్ కోర్టులో పిటిషన్ వేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిరాధార ఆరోపణలు చేయడంతో పాటు తప్పుడు కథనాలను ప్రచురించినందుకు కేటీఆర్ ఈ దావా వేశారు. తప్పుడు సమాచారాన్ని తొలగించడంతో పాటు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారంగా రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2025 ఆగస్టు 8న బండి సంజయ్ తప్పుడు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలలో తెలంగాణ ఎస్ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్. ఆర్థిక అవకతవకలకు ముడిపెట్టారని తెలిపారు. ఏబీఎన్ తెలుగు, ఎన్టీవీ, టీవీ5, వీ6, ఏఎన్ఎన్ తెలుగు వంటి టీవీ ఛానెళ్లు, ఇండియా టుడే, ఎన్డీటీవీ, డెక్కన్ హెరాల్డ్, టైమ్స్ ఆఫ్ ఇండియా వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, అలాగే ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్, గూగుల్, మెటా (ఫేస్‌బుక్/ ఇన్‌స్టాగ్రామ్) వంటి సోషల్ మీడియా సంస్థలు ఈ వ్యాఖ్యలను విస్తృతంగా ప్రసారం చేశాయన్నారు. కేవలం పరువుకు భంగం కలిగించడమే కాకుండా, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశించినవిగా ఉన్నాయని తెలిపారు. ఈ ఆరోపణలపై లీగల్ నోటీసు పంపినప్పటికీ, బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పడానికి నిరాకరించారని.. న్యాయస్థానాన్ని ఆశ్రయించానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు.



## చట్టవిరుద్ధమైతే సర్ రద్దు చేస్తాం

**న్యూఢిల్లీ :** బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్‌ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను సో మవారం హెచ్చరించింది. అయితే రా జ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్టు పేర్కొంది. బీ హార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వే కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని, అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తరువాత తీర్పును వెలువరిస్తామని, బీహార్ ఎస్‌ఐఆర్‌పై తమ తీర్పు పాన్‌ఇండియా ఎస్‌ఐఆర్‌కు వర్తిస్తుందని అ త్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దే శం మొత్తం మీద నిర్వహించే ఇలాంటి కసరత్తును తాము ఆపబోమని కోర్టు స్పష్టం చేసింది.

### తెలంగాణకు మరో 40 వేల

## మెట్రిక్ టన్నుల యూరియా

- ఎరువులు, రసాయనాల శాఖ ఆదేశాలు
- ఈ నెలలోనే రాష్ట్రానికి లక్షా 4 వేల టన్నులు
- రెండోసారి ఢిల్లీకి మంత్రి తుమ్మల
- జూలైలోనే నడ్డాకు సీఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా యూరియా కొరత రైతు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితి ముందే గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై 8నే ఢిల్లీలో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబరు 3న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి యూరియా కొరత తీర్చాలని కోరారు. రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రులను కలిసి సమస్యను విన్నవించారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి ఢిల్లీకి వచ్చారు. కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియాను తక్షణమే కేటాయించాలని కోరారు. దేశీయంగా యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేదని, ఈ నేపథ్యంలో విదేశాల నుంచి దిగుమతయ్యే యూరియాలో తెలంగాణకు తగు ప్రాధాన్యం ఇస్తామని రజత్ కుమార్ హామీ ఇచ్చారు. వెంటనే 40 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలిచ్చారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వరి, మొక్కజొన్న, పత్తికి యూరియా ఎంతో అవసరమని తెలిపారు. ఈ పది, పదిహేను రోజులు అత్యంత



కీలకమని, అందుకే.. తెలంగాణ రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సరఫరా చేయాలని కోరినట్టు చెప్పారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన లోటును పూడ్చేవిధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని అన్నారు. సెప్టెంబరు నెలలో ఇప్పటి వరకు లక్షా 4 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేశారన్నారు. రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా, దేశీయంగా యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుంచి దిగుమతయ్యే యూరియాలో 40 వేల మెట్రిక్ టన్నులు తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలిచ్చారని తెలిపారు. గతంలో ఇచ్చిన ప్రణాళిక ప్రకారం ఈ వారంలో సరఫరా అయ్యే 40 వేల మెట్రిక్ టన్నులకు ఇది అదనమని చెప్పారు.

### ఎయిర్ పోర్టులను తలపించేలా

## రైల్వేస్టేషన్ల అభివృద్ధి



- మంచిర్యాలలో రూ.26 కోట్లతో అమృత్ భారత్ పనులు
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ - సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డిఆర్ఎం గోపాలకృష్ణన్, రఘు, దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ, రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
16-09-2025



## మంత్రి వివేక్ సతీమణి సరోజ కు అంతర్జాతీయ గుర్తింపు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
దుబాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిబా దుబాయ్ - 2025, సౌత్ పవర్ లిస్ట్ 100 కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సతీమణి, ప్రముఖ వ్యాపారవేత్త గడ్డం సరోజ చోటు దక్కించుకొని, అంతర్జాతీయ గుర్తింపు పొందారు. ఆమె వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి, విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ను దేశవ్యాప్తంగా విస్తరింపజేయడమే కాకుండా కొత్త సాంకేతికతలను పరిచయం చేసి, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన దిశగా ముందడుగు వేస్తున్నారు. అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనల స్ఫూర్తితో పేద, వెనుకబడిన వర్గాలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) విద్యార్థుల కోసం కాక వెంకటస్వామి అంబేద్కర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ తో ప్రారంభించి, కేజీ నుండి పీజీ వరకు సబ్సిడీతో విద్యా సహాయ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ కు ఆమె ప్రిన్సిపాల్ గా ముందుండి విజయవంతంగా కొనసాగి స్తున్నారు. ఈ ఇన్స్టిట్యూట్స్ తో ప్రతి సంవత్సరం 6000 మంది విద్యార్థులు లబ్ధి పొందు తున్నారు. ఈ పురస్కారంతో ఆమె కృషి, పట్టుదల సమాజం పట్ల చూపుతున్న బాధ్యతను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,దక్షిణాది నుంచి వెలువడిన ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని, సరోజా వివేకానంద్ విజయం ప్రతి తెలంగాణ వారికి గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రజలు,మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులు,అభిమానులు ఆమెకు అభినందనలు తెలుపుతూ,ఆమె భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గుంతల రోడ్డు పనులు ప్రారంభంతో హర్షం వ్యక్తం

**జిల్లా మంత్రి కోమటిరెడ్డివెంకటరెడ్డి కి**
**ఎమ్మెల్యే మందుల సామెల్ కు కృతజ్ఞతలు....**
**తుంగతుర్తి సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్**
**అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన్ సుందర్**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి**
**(పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి మెయిన్ రోడ్డుపై భారీ గుంతలతో వర్షపు నీటితో ద్విచక్ర వాహన ద్వారాలు జారి పడటం కోర్టుకు వచ్చే కక్షదారులు వాహనాలపై నుండి పడి కాళ్లు చేతులు విరిగిన వాళ్లు ఎంతోమందికి దెబ్బలు తగిలిన సందర్భాలతో నేను సైతం అంటూ తుంగతుర్తి సివిల్.కోర్టు మండల లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపర్తి జ్ఞాన సుందర్ పోయిన నెలలో తుంగతుర్తి మెయిన్ రోడ్డు ను బాగు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జిల్లా రెవెన్యూ రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నకు వినతి పత్రం



ద్వారా సీఎం రేవంత్ రెడ్డి కూడా అందివ్వడంతో తక్షణమే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే రోడ్డును బాగు చేసే పనులు మొదలు పెట్టాలని గత నెల 25న కాంట్రాక్టర్ కు జిల్లా మంత్రి ఆదేశాల మేరకు జిల్లా డీ ఈ కి తక్షణమే తుంగతుర్తి మెయిన్ రోడ్డు ను గుంతలు లేకుండా పూడ్చి వేయాలని ఆదేశాలు రావడంతో తదుపరి తుంగతుర్తి పట్టణాన్ని మెయిన్ రోడ్డు ను సందర్శించి జిల్లా అధికారులు గుంతల రోడ్డును తీసివేసి బాగా వర్షపు నీరు ఆగేచోట సిసి రోడ్డును,ఎత్తైన ప్రదేశంలో డాంబర్ రోడ్డు ను వేయడం జరుగు తుందని జిల్లా రోడ్ల అధికారి తెలియ పరిచారు. ఆ కథనానికి గత వారం రోజుల క్రితం వర్షాలు బాగా రావడంతో భారీ గుంతలలో నీరు నిలిచి ఉండడంతో మెయిన్ రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులకు గుంతలు కనిపియక ద్విచక్ర వాహనదారులు కింద పడిపోతున్నారు. తక్షణమే పనులు స్టార్ట్ చేయాలని మరోసారి తుంగతుర్తి లాయర్ల అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్ మరో వార్తను పత్రికల వారితో చెప్పడంతో మరోసారి వార్త వచ్చింది. తక్షణమే పనులను ప్రారంభించారు. దీనితో మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్, ఉపాధ్యక్షులు కారింగుల వెంకటేశ్వర్లు,పలువురు లాయర్లు రోడ్డు ను త్వరితగతిన పనులు చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియపరిచారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగ ఉండాలి

**సూర్యాపేట షీ టీం. ఎస్సై నీలిమ**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతురాజు వెంకన్న)**
ఎస్పీ కే నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి ప్రసన్న కుమార్ , సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో గంజాయి మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఇమాంపేట ఆదర్శ పాఠశాల, కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సూర్యాపేట షి టీమ్ ఎస్సై నీలిమ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు, ఆలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారు అన్నారు, డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావము సోషల్ మీడియా ప్రభావము రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు.సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం




కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట రూరల్ 2 ఎస్సై వెంకట్ రాములు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ పి. సైదులు, బి.రమేష్,రవి కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ అశోక్,మానవ అక్రమ రవాణా కార్యక్రమం హెచ్ సి సాగర్ , షీ టీం హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, షీ టీం మహిళ కానిస్టేబుల్ ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ కుటుంబాన్ని సందర్శించిన ఎమ్మెల్యేలు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**
మోతే మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో గల మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మల్సూర్ కుటుంబాన్ని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తో కలిసి సందర్శించి వారి కుటుంబ సభ్యులతో సుమారు గంటల పైగా గడిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వివరాలు, ఆర్థిక పరిస్థితి, రోజువారి జీవన విధానంపై ఆరా తీశారు,. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఉప్పుల మల్సూర్ కుటుంబానికి, గ్రామంలో ఉన్న కుటుంబ సభ్యులకు 3 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, మరియు ఇతర ప్రాంతాల్లో ఉన్న మల్సూర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారంతో పాటు ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం అవకాశ కల్పించడానికి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి మాజీ ఎమ్మెల్యే ఉప్పల మల్సూర్ కుటుంబానికి న్యాయం చేయడానికి, ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. సూర్యాపేటకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి తుది శ్వాస వరకు నిబద్ధతతో నిజాయితీగా ప్రజల పక్షాన పని చేసి చివరి దశలో తన కులవృత్తి అయిన చెప్పులు కుట్టుకుంటూ జీవన సాగించిన, నిజాయితీ కలిగిన నాయకుడిని భవిష్యత్ తరాలు గుర్తుపెట్టుకునేలా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉప్పల మల్సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వపరంగా జయంతి, వర్ధంతి, కార్యక్రమాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలుగు వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపాటి గురవారెడ్డి, సామ వెంకరెడ్డి వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తల అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లాభాలపై యాజమాన్య మొండి వైఖరి విడనాడాలి



**వాస్తవ లాభాలు ప్రకటించి 35శాతం లాభాల వాటా చెల్లించాలి**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి యాజమాన్యం గత ఆర్థిక సంవత్సరం 2024 - 25 లో సింగరేణికి వచ్చిన లాభాల ప్రకటన విషయంలో తన మొండివైఖరి విడనాడి, వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. సింగరేణిలో నెలకొన్న పలు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ముందుగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సొంతింటి పథకం అభిప్రాయ ఓటింగ్ లో పాల్గొని, సొంతింటి పథకానికి అనుకూలంగా ఓటు వేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. లాభాల వాటా తోపాటు పలు పెండింగ్ సమస్యలైన సొంతింటి కల అమలు చేయాలని, పెర్క్ పై ఐటి తిరిగి చెల్లించాలని, సెక్యూరిటీ సిబ్బంది ఖాళీలు భర్తీ చేయాలని, క్లరికల్ పరీక్షను నిర్వహించాలని, యాక్టింగ్ ప్యానెల్ లిస్టు ప్రకారం సెప్టెంబర్, మార్చ్ మాసాలలో పదోన్నతులు ఇవ్వాలని, నూతన బదిలీ ఉత్తర్వులను సవరించాలని, సేఫ్టీ ట్రైపార్టీ సమావేశాలకు అన్ని యూనియన్లను ఆహ్వానించాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ ల సంఘాల నిర్లక్ష్యంతోనే ఇప్పటివరకు యాజమాన్యం లాభాలను ప్రకటించడం లేదని, లాభాలలో అవకతవకలు జరుగుతున్నట్లు కార్మికులకు అనుమానం కలుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. సింగరేణిలో పారిశ్రామిక సంబంధాలు దెబ్బ తినక ముందే యాజమాన్యం వెంటనే లాభాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణికి రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణిలో గెలిచిన సంఘాలు ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను ఇంతవరకు ఏ ఒక్కటి అమలు పరచడంలో కానీ ఉత్తర్వులు విడుదల చేయించడంలో కానీ పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ సంఘాలు బుద్ధి తెచ్చుకొని, అన్ని సంఘాలను కలుపుకొని, కార్యాచరణ రూపొందించాలని సూచించారు. క్లరికల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి సంవత్సర కాలమైనప్పటికీ నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన వారు కార్మిక క్షేత్రంలోకి వచ్చి, వారి కార్యాచరణ కార్మికులకు తెలియజేసి, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, యాజమాన్యంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు, అన్ని గనుల పిట్ కమిటీ నాయకులు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి**



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోటర్ గజం శ్రవణ్ నేత**
సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు.నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, రాచకొండ గిరి,చిలువేరు వెంకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కి గణేష్ లడ్డు ప్రసాదం అందచేసిన బిఆర్ఎస్వి నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**

చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్వి నాయకులు హైదారాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ మున్సిపాలిటీ బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు ఊదరి రాకేష్ ,యండి అమీర్ లు కలిసి చౌటుప్పల మున్సిపాలిటీ విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలలో నవరాత్రులు పూజలు చేసిన గణనాథుని లడ్డూను 36000/- రూపాయలకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు.అట్టి ప్రసాదం లడ్డును తీసుకొని కేటీఆర్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ రాకేష్,అమీర్ లను అభినందించి సంతోషము వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాలకూర్ల రమేష్,మహ్మద్ అత్తు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెద్దపల్లి సత్యనారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సత్యనారాయణ కు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి నియామక పత్రం అందజేశారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో తనకు రాష్ట్ర సంఘంలో ప్రాతినిధ్యం కల్పించడం, తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. విశ్వబ్రాహ్మణులు హక్కుల కొరకు పోరాడుతూ, నిర్దేశిత లక్ష్యాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు కేటాయించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ప్రభుత్వం

### విద్యను తాకట్టు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును చీకట్లోకి నెట్టేస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తూ, వారి జీవితాలతో ఆటలాడుకుంటుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ ఆరోపించారు. వెంటనే విద్య వ్యవస్థలో పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లాలోని పలు డిగ్రీ, పిజి కళాశాల ఎదుట పిడిఎస్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, బకాయిలు విడుదల చేయాలని, విద్యా వ్యవస్థను నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 8200 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్లో ఉండటం వలన కళాశాల మూతపడే పరిస్థితి ఏర్పడిందని, కళాశాల మూతపడితే విద్యార్థుల కలలు ఛిద్రమవుతాయని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనే కారణమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను తాకట్టు పెట్టి,వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు చదువును మధ్యలో ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థి సంఘాలు, కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు అందరు కలిసి ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాల పోరాటంపై ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ లు, ర్యాలీలు, ముట్టడిలతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రేపటి బంద్ కు పిడిఎస్యూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వివేక్‌తో సమావేశమైన టిజిఈజేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి సోమవారం విచ్చే సిన రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామిని కలెక్టరేట్ కార్యాలయంలో టి జి ఈ జేఏసీ చైర్మన్ గడి యారం శ్రీహరి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సివిల్ సర్వీస్ జాయింట్ స్టాప్ కౌన్సిల్ ను తిరిగి ఏర్పాటు చేసినందుకు, అదేవిధంగా మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు హాల్టింగ్ ఇచ్చేలా కృషి చేసినందుకు టీజీఈజేఏసి తరపున మంత్రి వివేక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఈజేఏసి కో చైర్మన్ పొన్న మల్లయ్య, పబ్లిసిటీ కార్యదర్శి జాడి రామ్ కుమార్,తంగళ్లపల్లి తిరుపతి, టీఎన్జీవోస్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రాజు, సురేందర్, యూసఫ్ లు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు డబ్బులు పెంచి ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి ఎమ్మార్పీఎస్ చిన్నగూడూరు మండల అధ్యక్షులు తుడుం ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఆకారపు నారాయణ మల్లయ్య. వీరన్న. వెంకన్న.లింగయ్య. యశోద. సుకమ్మా. ఎల్లయ్య, పూలమ్మ.బుజ్జి.మేరీ.ఎల్లమ్మ.సరోజ.మల్లయ్య మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు,

## బొగ్గు పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘీభావ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు. పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ కోల్ ఇండియా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలకత్తా లోని కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేస్తూ, ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటయ్య గత 27 సంవత్స రాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మేన్స్ పెన్షనర్ లకు కరువు భత్యంతో కూడిన 50 శాతానికి పెన్షన్ ను పెంచాలని, కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బొగ్గు అధికారులకు మాదిరిగానే ఉద్యోగులకు సైతం 2017 నుంచి 20 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలని, అధికారులకు అమలు చేస్తున్న విధంగా ఉద్యోగులకు సైతం 25 లక్షల వరకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఏరియా ఆసుపత్రులలో ఉచితంగానే వైద్య సదుపాయం కల్పించాలని, బిపి, షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలని కోరారు. అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు లేదా 200 గజాల ఖాళీ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు.60 సంవత్సరాల పైబడిన బొగ్గు పెన్షన్ దారులకు,వయోవృద్ధులకు రైల్వేలలో ఆర్టీసీ బస్సులలో గతంలో మాదిరి రాయితీలు కల్పించాలని కోరారు.సింగరేణిలో మారు పేర్ల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కి నూతన భూగర్భ గనులను కేటా యించాలని కోరారు.సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నరసయ్య, సలహాదారులు పి పోచయ్య, నాయకుల్లో ఎల్లబోని గంగయ్య, రమేష్, రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, మేకల రామయ్య, పరిష శ్రీనివాస్, ఎం సత్యనారాయణ రావు, గూడ శ్రీనివాస్, దేవులపల్లి రామస్వామి లు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంపుదలలో పూర్తిగా విఫలమైందని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం ఆరోపించారు. సోమవారం ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ లు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వికలాంగులకు పెన్షన్ 4 వేల నుండి 6 వేల రూపాయలకు పెంచుతామని, వృద్ధులు, వితంతువులు, నేత, చేనేత కార్మికులకు 2 వేల నుండి 4వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చి తప్పిందని ఆరోపించారు. వెంటనే రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ పట్టణ మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల ఉపాధ్యక్షుడు ఆసంపల్లి అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపన్న, మండల కార్యదర్శి అఖిల్, సీనియర్ నాయకులు అయిందాల సది, రత్నం మొగిలి, వేల్పుల రాజారాం, కాంపెల్లి కుమార్, రేణిగుంట్ల పోచం, పాలనంది జనార్ధన్, బచ్చలి కిషోర్ లు పాల్గొన్నారు.

## కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థకు గత ఆర్థిక సంవత్సరం 2024 - 25లో వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, దానిలో కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీరాంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం ఏరియా ఎస్ఓటు జిఎం సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ, ముందుగా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సొంతింటి పథకం అభిప్రాయ ఓటింగ్ లో పాల్గొని, సొంతింటి పథకానికి అనుకూలంగా ఓటు వేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో పెట్టిన డిమాండ్లను ఇంతవరకు ఏ ఒక్కటి అమలు పరచడంలో కానీ ఉత్తర్వులు విడుదల చేయించడంలో కానీ పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ సంఘాలు బుద్ధి తెచ్చుకొని, అన్ని సంఘాలను కలుపుకొని, కార్యాచరణ రూపొందించాలని సూచించారు. క్లర్క్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి సంవత్సర కాలమైనప్పటికీ నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించి వారు కార్మిక క్షేత్రంలోకి వచ్చి, వారి కార్యాచరణ కార్మికులకు తెలియజేసి, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, యాజమాన్యంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ నాయకులు వెంగళ శ్రీనివాస్, సాయిల శ్రీనివాస్,షేక్ షావలి, తోడే సుధాకర్, సిరికొండ శ్రీనివాస్, చిగురు లక్ష్మణ్, తిలక్, సదానందం, బొజ్జ నవీన్, వెంకట్ రెడ్డి, గోడిసే రాజయ్య, ముచ్చకుర్తి రమేష్, సందీప్,టి వినయ్, ఈ వెంకటేష్,ఎం విజయ్ కుమార్, గట్టు మహేందర్ ,కాసీపేట రాజేశం, శ్రీకాంత్ లు పాల్గొన్నారు మే.

## కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వం ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో గల కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీరాజ్ ఈఈ రామ్ మోహన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ పని విస్తరణ, నిర్మాణం (2వ అంతస్తు) చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు ఎంపి లాడ్స్ 2024- 25 నిధుల క్రింద 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2వ అంతస్తు నిర్మాణ పనులను పూర్తి చేసి జనవరి 1వ తేదీ నాటికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

జిల్లాలోని నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 17న జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ సోమవారం ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ గ్రూప్ - మంచిర్యాల సంస్థలో మంచిర్యాల జిల్లాలో పని చేసేందుకు 10 బిజినెస్ డెవలప్మెంట్ ఎక్స్యూటివ్ పోస్టుల భర్తీ కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలిగి, 18- 25 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. బిగ్ సి సంస్థలో మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలలో పని చేసేందుకు 10 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, 13 స్టోర్ మేనేజర్, 5 క్యాషియర్ పోస్టుల భర్తీకి ఎస్ఎస్సి/ ఇంటర్/ డిగ్రీ/ ఎంబిఏ (ఫైనాన్స్) అర్హత కలిగి, 18- 30 మధ్య వయసుఊ గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 8978707913, 9581041888, 7702284181, 9110368501 సెల్ నెంబర్లలో సంప్రదించవచ్చునని సూచించారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

### రైతులు ఆందోళన చెందవద్దు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు అని ప్రతి రైతుకు యూరియా అందించేందుకు చర్యలు తీసు కుంటున్నామని చిన్న గూడూరు మండల అధికా రులు తెలిపారు. జయ్యారం గ్రామంలో యూరియా పంపిణి కేంద్ర వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతి రైతుకు యూరియా అందించే బాధ్యత మాది అని ఆందోళన చెందవద్దు అని తెలిపారు. ఉగ్గంపల్లి జయ్యారం రైతు వేదికలలో యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సంపత్ కుమార్, మండల అభివృద్ధి అధికారి యాకయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొన్నారు

## పెద్ద చెరువు ఆనకట్టకు నిధులు వెంటనే మంజూరు చేయాలి

### చిన్న గూడూరు రైతుల సమస్యలపై ఎమ్మెల్యే మురళి నాయక్‌కి వినతి

### సీనియర్ కాంగ్రెస్ నేతలు, బ్లాక్ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా పత్రం సమర్పణ

మహబూబాబాద్జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలానికి మ కు ప్రాణాధారం అయిన పెద్ద చెరువు ఆనకట్టకు అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే మురళి నాయక్‌ను కోరారు. ఈరోజు డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రావుల రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

### భారీ వర్షాలతో దెబ్బతిన్న ఆనకట్టు

గత ఏడాది కురిసిన భారీ వర్షాల కారణంగా విఎస్ లక్ష్మీపురం (కేవులతండా) వద్ద ఆనకట్టు తెగిపోవడంతో పెద్ద చెరువుకు నష్టం వాటిల్లింది. దీంతో చిన్న గూడూరు మండలంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే సిద్ధమైన ఎస్టిమేషన్ కాపీని ఎమ్మెల్యే మురళి నాయక్‌కు అందజేశారు.

### వెంటనే స్పందించిన ఎమ్మెల్యే

రైతుల సమస్యను గమనించిన ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే స్పందించారు. ఇరిగేషన్ అధికారులకు 2 కోట్ల రూపాయల రీ-ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ఈ వారంలోనే మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిని కలిసి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
16-09-2025
4

# చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల రాష్ట్ర సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులు, చెన్నూరు నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ సాగులో భాగంగా యూరియా పంపిణీ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, పట్టాదారులు, కౌలుదారులను గుర్తించి ప్రణాళిక ప్రకారం యూరియా అందించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైనంత యూరియా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, యూరియా పక్కదారి పట్టకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగి జరిగిన పంట నష్టం సంబంధిత రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణ భాగంగా చెన్నూరు నియోజక వర్గానికి 1 వేయి 179 యూనిట్ల వ్యవసాయ పనిముట్లు కేటాయించడం జరిగిందని, వీటి వినియోగం ద్వారా రైతులకు వ్యవసాయ సాగు సులభతరం అవుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో సీజన్ మొత్తానికి పంట సాగుకు అవసరమైన యూరియా అందిస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని కలుపుతూ రహదారులు, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ శాఖ అనుమతులు పొందాలని, అనుమతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, మున్సిపల్ శాఖల ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి నీటి సరఫరా చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి మంజూరైన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, వైకుంఠధామాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. భీమారం మండల కేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టాలని, ఆసుపత్రులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. దోమల వృద్ధిని నిరోధించడంలో భాగంగా ఆయిల్ బాల్స్, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతులకు పనిముట్లను అందజేశారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన- వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల క్రింద రాయితీతో వ్యవసాయ పరికరాలు 75 శాతం వాటర్ షెడ్ రాయితీ, 25 శాతం లబ్ధిదారుని వాటా కింద అందించడం జరిగిందని తెలిపారు. జైపూర్ మండలంలోని 6 గ్రామాలకు మొదటి దశలో 597 పరికరాలు మంజూరయ్యాయని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ - శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. సామాజిక, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరాలలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 13 రోజులపాటు 91 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏరియా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

## ఏరియాలో పర్యటించిన టార్గెట్ కమిటీ



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది సైతం సింగరేణి యాజమాన్యం ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జనరల్ మేనేజర్, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఏ మనోహర్ సూచించారు.ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన సోమవారం కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జిఎం, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఏ మనోహర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు.2026 - 27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను, ఉత్పత్తిని సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావాల్సిన స్పేర్ పార్టుల గురించి కమిటీ సభ్యులు క్షుణ్ణంగా చర్చించారు. అదేవిధంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దానికోసం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం మొదలుగా అంశాలను సైతం చర్చించారు. అనంతరం కార్పొరేట్ జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం నేడు ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటించిందన్నారు. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు ఏరియాలోని వివిధ గనులు సాధించవలసిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుందన్నారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఏరియాలో ఉన్న భూగర్భ, ఉపరితల గనులు యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తాయని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టార్గెట్ కమిటీ సభ్యులు కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జిఎం సాయిబాబు, ఉపరితల గనుల జిఎం సూర్య నారాయణ రాజు, భూగర్భ గనుల జిఎం రఘురాం రెడ్డి, మార్కెటింగ్ జిఎం టి శ్రీనివాస్, ఏరియా అధికారులు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సివిల్ ఎస్ఈ రాము, కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ప్రాజెక్ట్ అధికారులు, గ్రూప్ గనుల ఏజెంట్లు పాల్గొన్నారు.

# కార్మికుల ఆశలను నీరుగార్చిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ

## విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ నేతలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కార్మికుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారానికి కార్మిక పక్షాన నిలబడి యాజమాన్యాలను ఒప్పించే బాధ్యతగల గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ స్ట్రక్చర్ సమావేశాలను బహిష్కరించి, వేలాది కార్మికుల ఆశలను నీరుగార్చిందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు ఆరోపించారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్మికుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరిస్తారని ఎన్నికల్లో మెజార్టీ కార్మికులు ఓటు వేసి ఏఐటీయూసీ ని గుర్తింపు సంఘంగా ఎన్నుకున్నారని, రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేయకపోగా, యాజమాన్యంతో చర్చలు జరపడం కానీ, ఒప్పించడం కానీ ప్రయత్నమే చేయడం లేదని ఆరోపించారు. ఇటీవల యాజమాన్యంతో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశాలను బహిష్కరించడం ఎంతవరకు సబబు అని, ఇది యాజమాన్యం, గుర్తింపు సంఘం కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించారు. గుర్తింపు సంఘంతో సమస్యలు పరిష్కారం కావని తేలిపోయిందని గుర్తింపు సంఘానికి చిత్తశుద్ధి ఉంటే, వెంటనే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని, సమావేశాలు ఏర్పాటు చేసి, సింగరేణి కొత్త గనులకు టెండర్లు వేయాలని, కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని సూచించారు. అదేవిధంగా పెర్క్ పై ఐటి మినహాయింపు సాధించాలని, అన్ఫిట్ కార్మికులకు సూటబుల్ జాబులు ఇచ్చేలా యాజమాన్యాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. లాభాల వాటాను సైతం వెంటనే కార్మికులకు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మిట్ట సూర్యనారాయణ, డి శంకర్ రావు, కుక్కల ఓదేలు, వై సత్యనారాయణ, సంగ బుచ్చయ్య, టి కృష్ణమోహన్, కొప్పుల బాబు,కారుకూరి తిరుపతి , శనిగారపు రామయ్య,సోగాల కన్నయ్య, నక్క బాబు,నూనె సాంబయ్య, భీమరపు సదయ్య, దేవ రమేష్, హనుమండ్ల రాజేంద్ర ప్రసాద్, తుంగల కుమారస్వామి, మధు బాబు, సిహెచ్ రాజకుమార్, భాస్కర్,తుంగల కుమారస్వామి, చిలుక రాజనర్సు, ఆకుల బాలకృష్ణ లు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో కుంకుమ పూజలు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

నాగులవంచ శ్రీ కోదండ రామాలయంలో కొలువైన శ్రీ కృష్ణ పరమాత్మ కు ఏదుకుల తిలకులైన మహా భక్తులు భక్తిశ్రద్ధలతో అభిషేకములు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించి సకల భక్తకోటికి ఆదర్శంగా నిలిచారు.

# ప్రజా వాణి సమస్యలను పరిష్కరించాలి

## తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చింతకాని తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు .పెన్షన్ ఇప్పించాలని ఒక దరఖాస్తు,కరెంట్ మీటర్ ఇప్పిం చాలని, తాను నివాసం ఉండే గుడిసె కాలిపోయిందని ఆదుకోవాలని ప్రజావాణిలో మూడు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం తీగల్ పహాడ్ కాలనీవాసులు తమ ప్రాంతంలో దాదాపు 200 పైన ఇండ్లకు సంబంధించి రాకపోకలు జరిగే చెరువు కట్ట రోడ్డును కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకొని, రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కాలనీవాసులు తమ కాలనీకి నల్లా నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ కొత్తూరు పల్లె గ్రామానికి చెందిన కురిసెంగ శ్రీనివాస్ తన దరఖాస్తులో మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ నుండి కొందరు తప్పుడు డిపెండెంట్ సర్టిఫికెట్లు పొందారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అట్టి ధృవపత్రాలను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన సోయం మధుమిత తాను ఇంటర్ పూర్తి చేసి డ్రాయింగ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్నానని, లక్సెట్టిపేట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామం బెస్తవాడకు చెందిన బోరే వెంకటేష్ తమ ప్రాంతంలో ఇళ్లలోకి మురుగునీరు, వర్షపు నీరు చేరడంతో పాటు రోడ్లపై నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని, మురుగు కాలువలపై అక్రమ కట్టడాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నయ్ సిల్క్స్ షాప్ 9వ వార్షికోత్సవం

## యువతులకు ప్రత్యేకంగా కలెక్షన్ విభాగాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ సబిహాగౌసోద్దీన్..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ కూకట్ పల్లి వై జంక్షన్ లో గల ది చెన్నయ్ సిల్క్స్ షాప్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా నూతనంగా యువతులకు ప్రత్యేకంగా రూపొందించిన కలెక్షన్ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబిహా గౌసోద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువతకు అనుగుణంగా డిజైన్లు, ఫ్యాషన్ ట్రెండ్స్ అందించడంలో చెన్నయ్ సిల్క్స్ ముందంజలో ఉంది. స్థానికంగా ఇలాంటి కొత్త విభాగాలు అందుబాటులోకి రావడం వినియోగదారులకు మరింత సౌలభ్యం కలిగిస్తుంది. సిబ్బంది పలు డిజైనర్ డ్రెస్ లను చూపించడం జరిగింది అని. అలాగే కూకట్ పల్లి ప్రాంత ప్రజలకు మంచి నాణ్యత, అద్భుతమైన ఎంపికలు అందించడం గర్వకారణం అని పేర్కొన్నారు..
ఈ కార్యక్రమంలో షాప్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# బాలానగర్లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బల్ రెడ్డి నగర్కు చెందిన గడియారం జనార్దన్ హుమ శంకర్ (48) ఇంటి మెట్లపై పడిపోవడంతో నుదుటిపై తీవ్ర గాయమై అపస్మారక స్థితిలోకి చేరాడు. భార్య ప్రశాంత్ లక్ష్మి గమనించి వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, వైద్యులు జనార్దన్ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. భార్య ఫిర్యాదు ఆధారంగా బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని ఇంజనీర్లు ముందుకు సాగాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని ఈ తరం యువత ఇంజనీర్ వృత్తిలో ముందుకు సాగాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య హాజరై పూలమాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను, రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ చాలామంది ఇంజనీర్ ఈ దేశంలో పనిచేశారు కానీ మనం మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఎందుకు జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నాం, వారు దేశానికి చేసిన సేవలు ఇంజనీరింగ్ విభాగంలో వినూత్నమైన సేవలు మన రాష్ట్రానికి, ఆంధ్రప్రదేశ్ కు, భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ఇచ్చారని వారి జన్మదిన జరుపుకుంటున్నాం అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇది నీకు పునాది అని, ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, మీరందరూ బాగా కష్టపడి చదివి మీకు, మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఎవరు కూడా డ్రగ్స్ మహమ్మారి నీ పారద్రోలాలని, యువత ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని, డ్రగ్స్ ను మన నుంచి దూరం ఉంచుకోవడానికి యువత ముందుండాలని, ఇంజనీర్స్ ఈ దేశానికి నిర్మాతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పి. భారతి ప్రిన్సిపల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్, సహా అధ్యక్షుడు కేఎల్వి రమణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాలచందర్, బాబా శ్రీనివాస్, వై. గణేష్, కళాశాల అధ్యాపకులు నాగరాజ్, నరేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ప్రజావాణికి 115 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి"

### తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

2010 సంవత్సరానికి ముందు ఉద్యోగంలో ప్రవేశించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తపస్ ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రికి వినతి పత్రం అందజేశారు. కొద్ది రోజులుగా ఉపాధ్యాయ లోకాన్ని ఆలోచింప చేస్తున్న అంశము టెట్ పరీక్ష పై దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు దాని ప్రకారం తీర్పు ఇచ్చిన నాటికి 5 సంవత్సరం ల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు తమ క్యాడర్ లో అవసరమైన టెట్ పరీక్ష క్వాలిఫై అయి ఉండాలి కాని 2010 సంవత్సరానికి ముందుగా వృత్తిలో ప్రవేశించిన వారికి ఎన్ సి టి ఈ సంబంధిత పరీక్షకు మినహాయింపు ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్ సి టి ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి ఉపశమనం కలిగేలా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేలు చేయాలని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా అఖిల భారత రాష్ట్రయ శైక్షిక్ మహా సంఘ్ అనుబంధ సంఘాలు తెలంగాణ నుంచి తపస్ ప్రధానమంత్రికి వినతి పత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరలి కృష్ణ వేణి, భట్టు బద్రినాథ్, రాష్ట్ర బాద్యులు రామకృష్ణ రెడ్డి, డింగరి మధుసూదన్, గోవర్ధన్, శ్రీనివాస్, సుదర్శన్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య

### కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం బర్దిపూర్ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి నరసయ్య బర్దిపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతులమీదుగా పైడిపల్లి నరసయ్యను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై బిజెపి, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కలిసి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తరుణ్ కుమార్, యశ్వంత్,, సంజీవ్ గౌడ్, అనంత్, సాయికుమార్, అభిలాష్, మహమ్మద్ అయాన్, మహమ్మద్ అఫ్రీన్ లు కాంగ్రెస్ పార్టీ చేరినారు. ఈ కార్యక్రమంలో డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, మాజీ సర్పంచ్ ఈగ నారాయణ రెడ్డి, మాజీ ఎం పి టి సీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పాల్గొన్నారు.

## 17న విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సెప్టెంబర్ 17న లార్డ్ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

## మేడిపల్లి సంపత్‌ను పరామర్శించిన పలువురు నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవల మరణించగా,వారి స్వగ్రామమైన జమ్మి కుంట మండలం రామన్నపల్లి గ్రామంలోని వారి స్వగృ హంలో శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్య క్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, పలువురు బీఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ నేత మేడిపల్లి మల్లేష్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, సంపత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విస్తృత ఏర్పాట్లు"

### అధికారులతో సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 17న నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ఈ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ తన చాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ముఖ్య అతిథితో పాటు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. వేదిక, సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి గురించి సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 2002, 2025 ఓటరు జాబితాలను సరి పోల్చండి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

రాష్ట్రంలో 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సరి పోల్చాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2002, 2025 సంవత్సరాల ఓటరు జాబితాల సరి పోల్చడంలో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకుని పరిశీలించాలని సూచించారు. ఆయా జాబితాలలో ఉన్న ఓటర్ల వివరాలను సరి చూడాలని, నూతనంగా నియమించబడిన బూత్ స్థాయి అధికారులకు తగు శిక్షణ అందించాలని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పోలింగ్ కేంద్రాల పరిధిని కేటాయించాలని, ప్రతి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సూపర్ వైజర్లకు కేటాయించాలని తెలిపారు. వారాంతంలోగా కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్, ఎలెక్టర్ డాటా మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేయాలని, వివరాలను గోప్యంగా ఉంచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,



జిల్లాలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సన్నద్ధం అయి ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం జరిపారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) నుండి ఆదేశాల అందిన వెంటనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. బిహార్ రాష్ట్ర సాధారణ ఎన్నికల దృష్ట్యా ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పూర్తయ్యిందని గుర్తు చేశారు. తెలంగాణాలో సైతం ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేసేలా సన్నద్ధం కావాలన్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను సరిపోల్చుకోవాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు, బీ.ఎల్.ఓలకు శిక్షణలు అందించాలని అన్నరు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం నిజామాబాదు నగరంలోని లయన్స్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్కిటెక్ట్ వెంకటేష్, బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ లెక్చరర్ గా పనిచేస్తున్న ఇంజనీర్ కొండ ప్రకాష్ లను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి. రాఘవేందర్, ప్రోగ్రామ్ చైర్మెన్ చెన్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సెలవు మంత్రులకు విన్నవించుకుందామని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును జయప్రదం చేయటం కోసం అంగన్వాడీ ఉద్యోగులు సన్నద్ధమైన సందర్భంలో. ఉద్యమాన్ని అనుచడం కోసం నిన్న రాత్రి నుంచే సిఐటియు నాయకులను, అంగన్వాడీ నాయకులను కార్యకర్తలను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించటాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని అణచాలనుకోవటం అవివేకమని గత ప్రభుత్వాలు ఇదే పద్ధతుల్లో ఉద్యమాలను పోలీసుల ద్వారా అనుచాలని చూసి ఏ రకంగా ప్రజా తిరస్కారానికి గురయ్యారో అందరికీ తెలిసిందే అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో ఆలోచించటం సరైంది కాదని తెలిపారు. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణ అని చెప్తూనే మరొకవైపు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడకుండా పోలీసుల చేత బలవంతంగా అరెస్టులు చేయటం ఏ విధంగా ప్రజాస్వామ్య పరిరక్షణ అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఉదయం 4 గంటల నుంచి తనను గృహ నిర్బంధంలో ఉంచటంతో పాటు బోధనలో సిఐటియు నాయకులు శంకర్ గౌడ్, వేషాల గంగాధర్, నవీపేట్ లో సిఐటియు నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్, జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారు. అదేవిధంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కైది దేవగంగు జిల్లా నాయకులు మంగాదేవి, గోదావరి, కరుణ, లక్ష్మి తదితరులతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అంగన్వాడీ టీచర్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారని, ఇన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన ధోరణిని మార్చుకొని అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. లేనియెడల వారి ఆందోళన మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు.

పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ
రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి
టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి
రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషన్ ఇంటెన్సివ్

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 16-09-2025


# అరెస్టులతో అడ్డుకోవాలని చూసినా ఆగని అంగన్వాడీల ఆందోళన

## అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ సిటీ

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం మంత్రుల ఇళ్ల ముందు ధర్నాలకు పిలుపునివ్వడంతో ఒకరోజు ముందు నుంచే అంగన్వాడి నాయకులను టీచర్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషనులకు తరలించి నిర్బంధించినప్పటికీ పట్టు వదలకుండా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇంటి ముందు ధర్నాకు పెద్ద ఎత్తున అంగన్వాడి టీచర్లు వచ్చారు. అంగన్వాడీ ఉద్యమంలో పాల్గొనటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ ముందుగానే రహస్య ప్రాంతానికి వెళ్లి ధర్నా సమయానికి మారువేషంలో బుర్కాదరించి హాజరైనప్పటికీ నాలుగో టౌన్ పోలీసులు నూర్జహాన్ ను అరెస్ట్ చేసి ఈడ్చుకు వెళ్లారు. అయినప్పటికీ అంగన్వాడి కార్యకర్తలు పట్టు వదలకుండా వినాయక్ నగర్ లోని బసవ గార్డెన్ నుంచి ధర్నా చౌక్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శనగా వచ్చి అక్కడ బైఠాయించారు. అరెస్టు చేసిన తమ నాయకులను అంగన్వాడీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఎన్టీఆర్ చౌరస్తాలో రాస్తారోకోకు పూనుకున్నారు. దాంతో పోలీసులు అరెస్టు చేసిన నాయకులను కార్యకర్తలను విడుదల చేసిన తర్వాత ఉద్యమాన్ని విరమించుకోవడం జరిగింది. అరెస్ట్ అయిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ధర్నా శిబిరానికి చేరుకొని అక్రమ అరెస్టులతో అంగన్వాడీల ఉద్యమాన్ని అంశాలని చూడటం ప్రభుత్వానికి తగదని సమస్యల పరిష్కారం పైన చూపాల్సిన శ్రద్ధ అరెస్టుల పైన పెట్టడం సర్ సరైంది కాదని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రీ ప్రైమరీస్ కేంద్రాలను, అంగన్వాడీ కేంద్రాల కు కేటాయించాలని, ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు పెంచుతామన్న 18 వేల వేతనాన్ని వెంటనే అమలు జరిపాలని, రిటైర్డ్ ఐనా ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను పెన్షన్ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అంగన్వాడీలకు అరెస్టులు కేసులు కొత్త కాదని సిఐటియు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక పోరాటాలను చేసిన అనుభవం వారికి ఉందని అందువల్ల గత ప్రభుత్వాల మాదిరిగా ప్రభుత్వం నిర్బంధాల ద్వారా ఉద్యమాల్ని అంచాలనుకోవటం అవివేకం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలతో తమ నిరసనను వెలగక్కారు. ఇందులో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. స్వర్ణ, జిల్లా కోశాధికారి చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు మంగాదేవి, జిల్లా నాయకులు వాణి, విజయ, లక్ష్మి, వసంత, సూర్య కళ, రాజ్యలక్ష్మి, లావణ్య, ఆయా మండలాల నుంచి పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా టాపర్స్‌కు గోల్డ్ మెడల్స్ అందజేత..




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంజనీర్స్ డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టాపర్ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మెడల్స్ సర్టిఫికెట్స్ తో ప్రశంసించారు. ఇందులో భాగంగా పాలిటెక్నిక్ కళాశాల టాపర్స్ విద్యార్థులు ఆరుగురికి గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ పేమెంటు, బిగాల కృష్ణమూర్తి ట్రస్ట్ నుంచి రూ. 10వేల చెక్కు, సర్టిఫికెట్ తో బహుకరించారు. ఏ. కైవల్య,బి.జాహ్నవి, కే. నెక్సన్, జే. రేణు శ్రీ, ఎం. శృతి, ఎన్.దాక్షాయిని పాటిలలకు అందజేశారు.గ్రాడ్యుయేషన్ డే సైతం నిర్వ హించి విద్యార్థులకు సంవత్సరం విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు.

# పోషణ మాసం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పిల్లల పెరుగుదలకు, పోషణ లోపం తగ్గించుటలో, బరువు లోపం లేకుండా పోషక ఆహారాలను అందించుటలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, నిజాయితీగా పని చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పోషణ మాసం కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, అధికారులకు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు నిర్వహించనున్న పోషణ మాసంలో భాగంగా రక్తహీనత, పౌష్టిక ఆహార లోపం పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి పరిష్కరించడమే పోషణ మాసం ముఖ్య ఉద్దేశ్యమని గుర్తు చేశారు. చక్కర, నూనె, ఉప్పు మోతాదుకు మించి వాడకుండా జాగ్రత్తలు సూచించాలన్నారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలలో ప్రస్తుతం వారు ఎంత బరువు కలిగి ఉన్నారు, వాస్తవంగా ఉండాల్సిన బరువు ఎంత అనే వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో రక్తహీనత రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అంగన్వాడీ టీచర్లు, సహాయకులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గ్రామ సభలో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. రక్తహీనత, అధిక బరువు వల్ల కిశోర బాలికలలో వచ్చే సమస్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో అధికారులందరు సమన్వయంతో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సరైన, పోషకాహార పద్ధతులు, త్రాగునీరు, పరిశుభ్రత, టీకాల గురించి అవగాహన కల్పించాలని, ఆరోగ్య సలహాలు సూచనలు అందిస్తూ చిన్నారులు పోషణ లోపం బారిన పడకుండా వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీఆర్డీఓ సాయాగౌడ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీఈఓ అశోక్, ఐ.సి.డీ.ఎస్ సీడీపీఓ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.




# సిర్పూర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సెప్టెంబరు 14 హిందీ దివస్ ను పురస్కరించుకొని సోమవారం మోపాల్ మండలం సిర్పూర్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరినీ ఏకం చేసే అనుసంధాన భాష హిందీ అని, హిందీ భాషను బాగా నేర్చుకుని విద్యార్థులు అందరూ అఖిల భారత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ హజారే శ్రీనివాస్ మాట్లాడుతూ హిందీ దివస్ ఏర్పడడానికి గల నేపథ్యాన్ని, అఖిల భారత స్థాయిలో అన్ని భాషల అనుసంధాన భాషగా హిందీని గుర్తించడానికి వెనుక, మహాత్మా గాంధీజీ కృషిని, భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను విద్యార్థుల ముందుంచారు. ఈ సందర్భంగా హిందీ భాషలో వివిధ పోటీలను విద్యార్థులకు నిర్వహించి విజేతలకు బహుమతులను వేదిక మీద అందించారు. పాఠశాలలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించిన హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ హజారే శ్రీనివాసును ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి నీలేశ్, అక్బర్ బాషా, వందన, డాక్టర్ కాసర్ల, లలిత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని వారి నివాసంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నూడ చైర్మన్ కేశ వేణు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమాతుల్లా, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి నరేష్ జాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ కలిసి సన్మానించారు.

# ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా షేక్ పెట్ ఓయూ కాలనీలో ప్రచారంలో పాల్గొన్న షేక్ పెట్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్, నస్రుల్లాబాద్ మండల అధ్యక్షులు నందు పటేల్, క్రాంతి, తో పాటు తదితరులు, ఉన్నారు.



# అంగన్వాడి భవన నిర్మాణాలను ప్రారంభించాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

అంగన్వాడి కేంద్రాలకు నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యుఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలి



- ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం
- ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, బిఎడ్, ఎంబీఏ విద్యాసంస్థల బంద్ కు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఎన్టీఆర్ చౌరస్తాలో పెండింగ్ లో ఉన్న 8000 ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని దర్న నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి రూ.8000ల కోట్ల రూపాయల ఫీజురియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితంతో చలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు పేద మధ్యతరగతికి విద్యార్థులకు ఉపయోగపడాలని ఉద్దేశంతోటి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకంని ఇప్పుడు వున్నా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో రంగానే విద్యారంగాన్ని పెద్ద పీఠవేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రియంబర్స్మెంట్ విడుదల చేయక ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ రాక అప్పులు చేసి మరి కాలేజీలను నడుపుతున్నారు. కానీ ఇప్పటికీ రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ విద్యాసంస్థల యజమాన్యం జీతాలు ఇవ్వలేక, బిల్డింగ్ రెంటులు కట్టలేని పరిస్థితిలో వున్నప్పుడు బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. కనీసం విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ విడుదల రాష్ట్ర ప్రభుత్వం అలోచన చేయకపోవడం అనేది సిగ్గు చేటు అని అన్నారు. ఎమ్మెల్యేల జీతాలు తీసుకోవడానికి డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు ఉండవా అని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇంకోసారి విద్యాసంస్థల యజమాన్యానికి పిలిచి చర్చలు జరపాలని, దాంతోపాటు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభొద్, నాయకులు రమేష్, దినేష్, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్

## జిల్లా అధ్యక్షుడిగా బోనకల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

నీటిపారుదల శాఖ సబ్ డివిజన్లో వర్క్ ఇన్‌స్పెక్టర్ పని చేస్తున్న బజ్జూరి రమణారెడ్డి రెండవసారి ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా ఆదివారం ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ ఎన్నికలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నుంచి వచ్చిన ఇరిగేషన్ శాఖ ఉద్యోగస్తులు అందరూ కలిసి జిల్లా అధ్యక్షులుగా రమణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రమణారెడ్డి బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజన్లో గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. బోనకల్ సబ్ డివిజన్ పరిధిలోనే సాగర్ ప్రతి కాలవ, ప్రతి ఆయకట్టు వివరాలు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి రమణారెడ్డి. రైతుతో మంచి సంబంధాలు కలిగి ఉండి తలలో నాలుకలా ఉంటూ రైతులకు నిత్యం సేవలందిస్తున్నాడు. ఎవరు పొలం ఎక్కడ ఉంది, ఆ పొలం ఎవరిదో పక్కాగా తెలిసిన వ్యక్తి రమణారెడ్డి. రైతులు ఎలాంటి సమస్యల పై వచ్చిన స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించటంలో దిట్ట. అటు రైతులతోనే కాకుండా ఇటు రాజకీయ నాయకులతో కూడా మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నాడు. పంటల సీజన్లో రైతులు నీటి కొరత సమయాల్లో ధర్నాలకు పూనుకునే సమయంలో తన చాకచక్యంతో వారితో మాట్లాడి సమస్య తీవ్ర రూపం దాల్చకుండా నివారించడంలో మంచి కృషి చేశారు. ఉద్యోగస్తుల సమస్యల పట్ల తనదైన శైలిలో చురుకుగా వ్యవహరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నందున రెండవ సారి జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు రమనారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారెడ్డికి బోనకల్ డి ఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈఈలు సామ్రాజ్, పిల్లలమర్రి ఏడుకొండలు, ఆఫీస్ సిబ్బంది, లస్కర్లు అభినందనలు తెలిపారు. అనంతరం రాష్ట్ర టిజిఓ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెల శ్రీనివాసరావు, టీఎన్జీవో ఎలక్షన్ ఆఫీసర్ బెజ్జంకి ప్రభాకరాచారి ఎన్నిక పత్రాన్ని రమణారెడ్డికి అందజేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, నగదు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇటీవల నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు, నగదు బహుమతులను అందజేశారు. యూత్ ఫెస్ట్ - 2025లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిజామాబాదు లోని జిల్లా స్థాయిలో గత నెల 25వ తేదీన గిరిరాజ్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటుచేసిన 5కే రెడ్ రన్ కళాశాల బాలుర విభాగంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ తరపున సిద్దార్థ్ మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్), బాలాజీ రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్)లు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో శ్రీవర్ధిని గిరిరాజ్ కాలేజ్ మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్), సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి అఖిల ద్వితీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ ) గెలుపొందారు. అదేవిధంగా గత నెల 23వ తేదీన బోర్గం ( పి ) హై స్కూల్ లో నిర్వహించిన క్విజ్ పోటీలలో ముబారక్ నగర్ కు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు దీక్షిత, గంగోత్రి మొదటి స్థానం (1000 క్యాష్ ప్రైజ్), కుమార్ గల్లికి చెందిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థినిలు మహేక్ ఫిర్దోస్, లావణ్య రెండవ స్థానం (500 క్యాష్ ప్రైజ్) ను పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్, మెడల్స్, క్యాష్ ప్రైజ్ తో విద్యార్థిని విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలినా చొంగుతూ మావి, డిఆర్డిఏ పిడి సాయ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజ శ్రీ, జిల్లా టీబి నియంత్రణ అధికారి. డాక్టర్ దేవి నాగేశ్వరి, జిల్లా విద్యాధికారి అశోక్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఎం సుధాకర్, టీబీసీవో రవి గౌడ్, నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రాములు ఆదివారం మృతి చెందాడు. 16వ వార్డులో ఓ ఇంట్లో రెంటుకు ఉంటూ కమ్మరి పని చేస్తూ కుటుంబ పోషణ సాగిస్తున్న రాములు ఆనారోగ్యంతో మరణించాడు. దహన సంస్కారానికి సైతం డబ్బుల సహాయం కోసం చూస్తున్న కుటుంబ సభ్యులకు వినోద్ మిత్రబృందం సురేష్ ,చిన్న,కృష్ణ,సురేష్,శ్రీకాంత్ ఐదు వేల రూపాయలు,పాన్ గల్లీ యూవకులు పంకజ్,పోశెట్టి,రాజేష్,హనుమంతు,శంకర్,శ్రీను లు ఐదు వేల రూపాయలు,మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ గైని నవీన్ కుమార్ రెండువేల రూపాయల ఆర్థిక సహాయంగా అందజేశారు. సహాయం చేసిన ప్రతి ఒక్కరికి రాములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ హామీల కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం రెంజల్ మండలంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ నిరసనలో వికలాంగులు,వృద్ధులు మరియు బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేయూత పెన్షన్లు పెంచాలని, కొత్త బీడీ కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరసనకారులు గ్రామంలో ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని,నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.అనంతరం, వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బండారి పోశెట్టి, కిన్నెర మోహన్, రవి, సాయిలు, గంగాధర్, వికలాంగుల నాయకుడు సాకిని గంగాధర్, మరియు సావన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్త వత్సలం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం భక్తవత్సలం నాయుడు సోదరుడు, తెలంగాణ ఉద్యమకారులు గడ్డం లీలా వినోద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భక్తవత్సలం, లీలా వినోద్ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. గడ్డం లీలా వినోద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి దశ, మల్లి దశలలో గడ్డం లీలా వినోద్ చురుగ్గా పాల్గొన్నారన్నారు. తాను తెలంగాణ ఉద్యమంలో నాతో పాటు పని చేశారని ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట ఎ ఎం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డిచ్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గు భోజన్న, బాగా రెడ్డి ఉన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలల బందుకు పిలుపు పిలుపునిచ్చినట్టు తెలియజేస్తూ వినతి పత్రాన్ని తెలంగాణ యూనివర్సిటీ లోని పరీక్షల నిర్వహణ అధికారి ప్రొఫెసర్ సంపత్ కుమార్, ఆడిట్ సెల్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అతిక్ కు వినతి పత్రం అందజేశారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు గత మూడు సంవత్సరాలుగా విడుదల కాకపోవడంతో కళాశాలలు నడపడం కష్టమైపోయిందని ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్ రెడ్డి, నరాల సుధాకర్ అన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు డిగ్రీ మరియు పీజీ కళాశాలలు బందుకు పిలుపునివ్వడంతో తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో గల అన్ని ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలను నిరవధికంగా బంద్ చేస్తున్నట్టు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల అయ్యే వరకు కళాశాలలు తెరిచే ప్రసక్తి లేదని అన్నారు. ఉద్యోగుల జీతభత్యాలు ఇవ్వలేక కళాశాల వల్ల బిల్డింగుల అద్దె కట్టలేక దీన పరిస్థితిలో ఉన్నామని వాపోయారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి తమను ఆదుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, నరాల సుధాకర్, శ్రీనివాస్ రాజు, గురువేందర్ రెడ్డి, నిషిత రాజు, అరుణ్ కుమార్, రాజేందర్, వెంకట కిషన్, దేవారెడ్డి, అరుణ్ రెడ్డి, హకీమ్, రమణ, అనిల్ రెడ్డి, విజయ్, నవీన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కుంటల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్‌పలి

వివేకానందనగర్ డివిజన్‌లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు సోమ వారం పర్యవేక్షించారు. కుంటల మరమ్మత్తు, శుభ్రత, లైటింగ్, నీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను జిహెచ్ ఎంసి అధికారులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.



## సిపిఎం సానుభూతి పరురాలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని కోదుమూరు గ్రామానికి చెందిన దంతాల సీతమ్మ 55 సంవత్సరాలు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు ఆమె మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సీతమ్మ బ్రతికినంత కాలం పార్టీతో ఉన్నారని ఏ కార్యక్రమాలు జరిగినా ముందుండి పాల్గొనేవారు వారి కుటుంబం ఇప్పటివరకు పార్టీని అంటి పెట్టుకున్నారని ఆమె అకాల మరణం పార్టీకి ఎంతో తీరని లోటుగా భావిస్తున్నామన్నారు వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎప్పుడు అండదండలుగా ఉంటుందని వారి కుటుంబానికి తెలిపారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము, శాఖ సెక్రెటరీ నక్కన బోయిన శాంతారావు, సీనియర్ నాయకులు తిగుళ్ల నాగులు, మాదినేని రవి, బందెల కళ్యాణ్ ,చిట్టి మోదు చిన్న లింగయ్య ,భయ్యా బాలాజీ శ్రీను సభ్యులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, సాయికృపానగర్ కాలనీలో గల ఎస్టీ బాలుర వసతి గృహంలో పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు నిర్వహించింది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు విద్యార్థులకు షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కళాబృందం పాటలు, మాటల రూపంలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా సందేశాలను అందించింది. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించింది. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి ముప్పులపై జాగ్రత్తలు వివరించింది. సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తూ టోల్ ఫ్రీ 1930 నెంబర్, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100ను వినియోగించాలని, అదనంగా 8712686094 ద్వారా కూడా సహాయం అందుబా టులో ఉంటుందని పోలీస్ సిబ్బంది తెలిపారు. మహిళలు, చిన్నపిల్లలపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు, లైంగిక దాడులపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇన్‌ఛార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ, తిరుపతి, శేషారావు, ప్రభాకర్, సాయిలు, ఎక్సైజ్ సీఐ దిలీప్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
16-09-2025


# బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

బాధితుల సమస్యల పట్ల పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీసులు ప్రజల రక్షణ భద్రతకై ఎల్లవేళలా ముందుంటారని ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించడం తెలిపారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ గారికి తెలియజేసి పరిష్కరించాలని అర్జిలు సమర్పించారు.ప్రజల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించే జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఎస్పి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి



లో ప్రజాలు దాదాపు 40 ఫిర్యాదులు జిల్లా ఎస్పీకి తేలిపారు . తెలియజేయలేని వారు, సుదూర ప్రాంతాల వారు నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సంప్రదించవచ్చని ఎస్పి తెలిపారు. ప్రజల సమస్యలైన, ఆసాంఘిక కార్యకలాపాల సమాచారమైన నేరుగా జిల్లా ఎస్పీకి వాట్సఅప్ ద్వారా తెలియజేయవచ్చును. ఈ కార్యక్రమంలో కుటుంబ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు, భూ అక్రమార్కులతో మోసపోయిన వారు, వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం లపై జిల్లా ఎస్పీ గారికి ప్రజలు సమస్యలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం లో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సప్లై మళ్ళీబంద్...

## 800గ్రామాలకు నీళ్లు లేక ఇబ్బందులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీలకు గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ అయింది.గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఉన్నా సరిపడా నీరు సరఫరా చేయడంలేదు.దీంతో స్థానికులు గత్యంతరం లేక పాత మినీ వాటర్ ట్యాంకులు, వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకొంటున్నారు. రెండు రోజులుగా నల్లా నీళ్లు రాకున్నా పట్టించుకునే వారు లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, సంగారెడ్డి జిల్లా అల్లాదుర్గం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ చిన్న చిన్న మరమ్మత్తులు జరుతుండడంతో భగీరథ నీటి సరఫరాఆగిపోయిందని భగీరథ గ్రిడ్ అధికారులు తెలిపారు. మరమ్మత్తులు మరో రెండు రోజుల సమయం పడుతుందని అప్పటివరకు దీనిద్వారా భగీరథ నీరు సరఫరా అయ్యే ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్స్వాడ, బోధన్ నియోజకవర్గం పరిధిల్లోని 800 గ్రామాలకు నీటి సరఫరా ఉండదని వారు పేర్కొంటున్నారు. గతంలో సైతం సింగూరు వద్ద పైప్ లైన్ లీకేజీ వల్ల భగీరథ నీటి సరఫరా బంద్ తో 10 రోజులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇలా ఎక్కడో ఒకదగ్గర పైప్ లైన్ లీకేజీ వల్ల గ్రామాలకు నీటి సరఫరా తరచూ బంద్ అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జన రంజకంగా ఉట్ల పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచలో గడివి సెంటర్ నందు యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా ఉట్ల పండుగను నిర్వహించారు. మూడు మట్టి కుండలను పగల కొట్టుట కొరకు అనేక రకాల ప్రయత్నాలు యాదవులు చేస్తుండగా, గ్రామస్తులు వారిని నిలవరించుతూ వారు ఉట్ల కొట్టకుండా రంగు నీటిని చెవులలో, కళ్ళలో కొట్టుసున్నటువంటి సంఘటనలు గ్రామస్తు ల్ని అబ్బురుపరిచినాయి. మూడు మట్టి కుండలను కొట్టిన తర్వాత ఎత్తుగా ఉన్న స్తంభాన్ని ఎక్కటానికి యాదవులు ప్రయత్నాలు చేస్తుంటే, గ్రామస్తులు వారు పైకి ఎక్కకుండా క్రిందకు పడే విధంగా ప్రయత్నాలు చేస్తుంటారు .చివరకు వారు స్తంభాన్ని ఎక్కి అక్కడ ఉన్నటువంటి వాటిని తీసుకొని క్రిందకు వస్తారు .ఇది ప్రతి సంవత్సరం జరిగే సాంప్రదాయం. అంతకుముందు యాదవులు కోదండ రామాలయంలో పూజలు నిర్వహించారు.



# మాక్లూర్ మండల కేంద్రంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సదస్సు.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ ఫంగ్షన్ హాల్లో బిసి, ఎస్టీ,ఎస్సి, మైనార్టీ, జెఎ సి సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జేఏసీ కన్వీనర్ కోటగిరి రామ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో మార్చి 31న హైదరాబాద్ కేంద్రంగా జేఏసీ ని ఆవిర్భావం ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ఆవిర్భావ సభ నిర్వహి ంచడం జరిగిందని తెలియజేశారు. దానిని కొనసాగింపుగా సోమవారం మాక్లూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తూ 90 శాతం మందికి రాజ్యాధికారమే లక్ష్యంగా రెడ్డి,వెలమ,కమ్మ రాజ్యాన్ని కూలగొట్టి,90 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని రాష్ట్రంలో నిర్మిస్తాం,దానికి గ్రామ గ్రామాన బీసీ ఎస్సీ ఎస్టీల మైనార్టీలకి అవగాహన సమావేశాలు నిర్వహిస్తాం అన్నారు. స్థానిక ఎన్నికల్లో లక్ష్యంగా రాష్ట్రంలో పోరాటం చేసి,రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. డియస్పి కార్యదర్శి సుమన్ మహారాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎస్ సి, బిసి ఎస్టీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారాధన్ మహారాజ్ కు జేఏసీ సభ్యులందరం గ్రామ గ్రామాన రానున్న ఎన్నికల్లో సత్తాచాటి గెలుపు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కోకన్వీనర్ రాజ్ కుమార్ , షేక్ హుస్సేన్, గాండ్ల రామచందర్ రాష్ట్ర డిఎస్పీ కార్యదర్శి సుమన్, జిల్లా డిఎస్పీ అధ్యక్షులు మహిపాల్, జిల్లా. డియస్పిప్రధాన కార్యదర్శి రమేష్ మహారాజ్, మురళి మాక్లూర్ మండల అధ్యక్షులు కిషన్ మహారాజ్,మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నడపి,( పెద్దులు) కేంద్రానికి చెందిన, దర్గల సాయిలు, కొత్త పెద్ద గంగాధర్, బాద్గునసాయులు.రమణ బీజేపీ, విడిసి ప్రసాద్,రవి మరియు జిల్లా జెఏసి కమిటి సభ్యులు ఒడ్డెన్న, వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యములో నిర్వహించారు

# సెక్యూరిటీ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన నేత

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

మేడ్చల్ జిల్లా మౌలాలి ఇండస్ట్రీ ఏరియాలోని "ఆదిత్య పెబ్సిల్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ సర్వీసెస్"లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేసిన ముత్తులా, మున్నిలాల్, కుమార్, అజయ్, కమల్‌లకు 2024 సంవత్సరం నుండి బాకీగా ఉన్న వేతనాన్ని ఇప్పించారు. కంపెనీ కాంట్రాక్ట్ భీమ్‌సింగ్, యాదవ్ వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి వెంటనే స్పందించి కంపెనీ మేనేజ్‌మెంట్‌తో చర్చించి కార్మికులకు రావలసిన మొత్తం రూ. 1.20 లక్షలు ఇప్పించారు. వేతనం అందుకున్న కార్మికులు తమకు న్యాయం చేసిన నాయకుడు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ కరపత్రాలను విడుదల చేసిన బిజెపి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణవిమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూసోమవారంనాడుభారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు పోస్టల్లను కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చినప్పటికీ తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17 నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో విలీనం చేయడం జరిగింది. ఎంతోమంది పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం వచ్చిందని గతంలో టిఆర్ఎస్పార్టీమేముఅధికారంలోకి వచ్చినంక తెలంగాణ విమోచన దినోత్సవంఅధికారికంగానిర్వహిస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడున్న ప్రభుత్వం సైతం తెలంగాణ విమోచన దినోత్సవం అని అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తుందని, అందుకని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవం అధికారి గంగా నిర్వహించాలని బిజెపి డిమాండ్చేస్తుంది.ఈకార్యక్రమంలో బిజెపిజిల్లాఉపాధ్యక్షులులక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్,గుడుగుట్ల అనిల్, బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి, ఉప్పల అశ్విన్., నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి. శ్రీనివాస్రావు, పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకటస్వామి ఏఐసిసి నాయకులు విశ్వనాథం, మేయర్ విజయలక్ష్మి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల షేక్ పెట్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికలకు సంబంధించి కీలకమైన అంశాలు మాట్లాడటం జరిగింది.

# బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షుడిగా ఇంగు రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బీర్కూర్ సహకార సంఘం అధ్యక్షుడిగా ఇంగు రాములు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారి (డిసిఒ) రామ్మోహన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు ఈ పదవిలో ఉన్న గాంధీ అనారోగ్యం కారణంగా రాజీనామా చేయడంతో, వైస్ చైర్మన్ రాధాకృష్ణకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన ఎరువుల బకాయిలు (రూ. 1.20 లక్షలు) చెల్లించకపోవడంతో డిసిఒ నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో పదవి నుంచి తొలగించారు. నూతన అధ్యక్షుడి నియామకంపై రాజకీయ చర్చలు నెలకొన్నాయి. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంగు రాములును ప్రతిపాదించగా, ఎంపీ సురేష్ షట్కర్, యువ నేత రవీందర్ రెడ్డి వర్గం మరో అభ్యర్థిని ముందుకు తేవడానికి ప్రయత్నించారు. చివరికి ముఖ్యమంత్రి ఆమోదంతో పోచారం ప్రతిపాదన ఖరారై, ఇంగు రాములు కొత్త అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినికి ఉత్తమ ర్యాంకు




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీజెడ్‌సీ పూర్తి చేసిన విద్యార్థిని నిఖిత ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించినకామన్పోస్ట్గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్టోరాష్ట్రస్థాయి 7వ ర్యాంక్‌ను దక్కించుకుంది. వృక్షశాస్త్రం (బోటనీ) విభాగంలో విద్యార్థిని ఈ ఘనతను సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొర్రి అశోక్, వృక్షశాస్త్ర విభాగాధిపతి రఘునాథ్, అధ్యాపకులు రమేష్, సచిన్ తదితరులు నిఖితను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నిఖిత సాధించిన ర్యాంక్ కళాశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని పోటీపరీక్షల్లో విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశం, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరడలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కోట లక్ష్మి కు రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు, వంకాయలపాటి మాధవరావు, సిపిఐ గ్రామ నాయకులు షేక్ దస్తగిరి, మట్టా రవి, గుండెపోగు ప్రభాకర్ ,కోట రాములు ,కోట హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, బాన్సువాడలో కాంగ్రెస్ బలోపేతం కోసం ఏనుగు రవీందర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజల్లోకి పార్టీ పథకాలను తీసుకెళ్లి, రోజువారీ ప్రచారంలో శ్రమిస్తున్న తీరు ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో తగిన గౌరవప్రదమైన స్థానం కల్పిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఏనుగు రవీందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (16-09-2025)_times of varha main (13-2).qxd 9/16/2025 6:24 AM Page 9



# ఎబివిపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**పెండింగ్లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి**

**ప్రభుత్వ అలసత్వం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరం అవుతుంది**

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ళ అజయ్**



**టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలనీ సోమవారం వర్ధన్నపేటలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోళ్ళ అజయ్ మాట్లాడుతూ.... ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని, రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా రూ.8600 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా వాటిని చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు చదువు దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్ విద్యార్థులకు బిక్ష కాదని, అది మా విద్యార్థుల హక్కు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావేతిరేక విధానాలను మానుకోవాలని, విద్యార్థులను చిన్న చూపు చూస్తుందని, సంక్షేమ పథకాలకు డబ్బులు వస్తున్నాయి కానీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం చెల్లించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తుందని మండి పడ్డారు. విద్యార్థుల జీవితాలు అతలాకుతలం అవుతున్నా, ముఖ్యమంత్రి చోద్యం చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. లేదంటే రాబోయే రోజులలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ముఖ్యమంత్రినీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవిపి వర్ధన్నపేట నగర కార్యదర్శి చిక్కొండ వినయ్, ఏబీవీపీ కార్యకర్తలు మనోజు, ప్రశాంత్, కార్తీక్, వెంకటేష్, శ్రీకాంత్, బిట్టు, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వీరందరిని పోలీసులు అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కి తరలించి ఎమ్మార్వో దగ్గర బైండోవర్ చేసి వదిలేసారు.

## రాందేవ్ రావు హాస్పిటల్‌కి అరుదైన గౌరవం



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి**

ప్రజలకు విశిష్టమైన వైద్య సేవలు అందిస్తున్న కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌కి ప్రతిష్ఠాత్మక లిలిఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డులులిలి దక్కాయి. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో యాక్ట్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్‌కు చెందిన పలువురు సిబ్బంది ఈ అవార్డులు అందుకున్నారు.

లక్ష్మి కమలాకర్–జీవిత సాఫల్య పురస్కారం, డాక్టర్ కల్పనా మంతెన– సుసరుత సేవా రత్న అవార్డు,శ్రవణ్ రెడ్డి–బెస్ట్ ఫార్మసీ మెయింటనెన్స్ అవార్డు లక్ష్మి కమలాకర్ 700 మంది రేఖి థెరపిస్టులు, 11 మంది గ్రాండ్‌మాస్టర్లను తయారు చేసిన విశేషం ఉంది. కుటుంబ, వృత్తి బాధ్యతలను సమానంగా నిర్వహిస్తూ సమాజానికి సేవ చేస్తున్నారు. డాక్టర్ కల్పనా మంతెన 15 ఏళ్లుగా రాందేవ్ రావు హాస్పిటల్‌లో పనిచేస్తూ, అట్టడుగు వర్గాలకు మెడికల్ సహాయం అందిస్తున్నారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను నిరంతరం కొనసాగిస్తున్నారు. శ్రవణ్ రెడ్డి 18 ఏళ్లుగా హాస్పిటల్‌లో ఫార్మసీ సేవలతో పాటు రక్తదానం, అన్నదానం, ఎమర్జెన్సీ సేవలతో ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డులు అందుకున్న ముగ్గురు ఆనందం వ్యక్తం చేస్తూ సమాజం పట్ల మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాకర్, డాక్టర్ యోబు, సరస్వతి, శోభా తదితరులు పాల్గొన్నారు. యాక్ట్ నౌ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.ఎస్.మూర్తి మాట్లాడుతూ మొత్తం 77 మంది ప్రతినిధులను సత్కరించామని వెల్లడించారు.




## ఏనుగు అనుచరుడిపై దేవస్థానం నిధుల వాడుక ఆరోపణలు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడలో కాంగ్రెస్ వర్గపోరు ముదురుతోంది. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి మధ్య నెలలుగా కొనసాగుతున్న విభేదాలు ఇప్పుడు మరింత ఊపందుకున్నాయి. ఇటీవల పోచారం వర్గానికి సన్నిహితుడిగా ఉన్న ద్రోణవల్లి సతీష్ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గంలో చేరడంతో ఆరోపణల తూటాలు మొదలయ్యాయి. పోచారం వర్గం ఆరోపణల ప్రకారం, బీర్కూర్, తిమ్మాపూర్ శివార్లలోని తెలంగాణ తిరుమల దేవస్థానం నిధులలో 30 లక్షలు ద్రోణవల్లి సతీష్ వాడుకున్నా, ఇప్పటివరకు చెల్లించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక, కలియుగదైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిధులు వాడుకకు గురయ్యాయన్న వార్త స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ఆరోపణలపై సతీష్ ఇంకా స్పందించకపోవడం గమనార్హం మరోవైపు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దేవస్థానం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.

# డివిజన్‌లో సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తాం..

**కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీ లో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. కాలనీ వాసులు కోరిన విధంగా వీధి దీపాలు, కొంతమేర మిగిలిఉన్న సీసీ రోడ్లు త్వరలో నిర్మిస్తామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సిహెచ్ భాస్కర్, అగ్రవాసు, మహేష్, బషీర్, ఖలీమ్, సుధాకర్, వెంకట్, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

**అందించిన బిజెపి నాయకుడు ఎన్.ఆర్.ఐ కోనేరు శశాంక్...**

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణి సంజీవ్ కుమార్ శనివారం రాత్రి బైక్ ప్రమాదంలో గాయపడి నిజాంబాద్ లోని వెల్నెస్ హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతూ ఉన్నారు. స్థానిక బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాన్సువాడ బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ వెంటనే స్పందించి రూ. 5000 ల ఆర్థిక సాయం అందించి, తన ట్రస్టు ద్వారా పేషంట్ కి కావలసిన మెడిసిన్ ఇప్పిస్తానని వారి కుటుంబ సభ్యులకు భరోసాన్ని ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో బిజెపి కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్, ప్రధాన కార్యదర్శి మీరు దొడ్డి సాయి గౌడ్, పొతంగల్ బిజెపి సీనియర్ నాయకులు మర్కిలి ప్రకాష్ పటేల్, తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. దివ్యాంగుల పింఛను 4000 నుండి 6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లు సైతం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బీర్కూరు మండలం దామరంచ గ్రామంలోని మంజీరా నదిలో ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. మృతి వయసు 35 ׀45 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఎత్తు 5.4 అడుగులు, తెలుపు రంగులో ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతదేహంపై నలుపు ప్యాంటు, మెరూన్ రంగు డ్రాయాలు, ఎడమ చేతిపై లింగమ్మ అనే పచ్చబొట్టు ఉన్నాయి. సమాచారం తెలిస్తే బీర్కూర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు. ఫోన్ నెంబర్లు.. 87 1268 6173, 871250 68 69.




## రుద్రూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల నిరసన

**టైమ్స్ ఆఫ్ వార్త–బాన్సువాడ:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని రుద్రూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వికలాంగులు నిరసన వ్యక్తం చేసి తాసిల్దార్ తారాబాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వికలాంగులకు, వృద్ధులకు ఎన్నికల్లో 6000 రూపాయలు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ కుమార్ షాట్కర్‌ని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి.

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్ ని తన నివాసంలో మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించిన బాన్సు వాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నస్రుల్లాబాద్ మండల అధ్యక్షులు నందుకు పటేల్ , మాజీ ఎంపీపీ మేక వీర్రాజు , మాజీ ఎంపీపీ బద్యానాయక్ , మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ , కమ్మ సత్యనారాయణ,కిషోర్ ,హన్మ గౌడ్ , ప్రశాంత్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుదల కోరుతూ తాసిల్దార్ కార్యాలయానికి వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం చింతకాని మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిరచారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఆసరా, చేయూత పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 కు, వికలాంగుల పెన్షన్ రూ.4,000 నుంచి రూ.6,000కు తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, కొమ్ము జాన్‌రాజు, జొన్నలగడ్డ పుల్లారావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, చాట్ల రాజేష్ తదితరులు, వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మండల పరిధిలోని నాగులవంచ ఎన్ .ఎస్ .పి క్వార్టర్స్ ఏరియాలో కనకదుర్గమ్మ విగ్రహం ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో స్థలదాత ఎనిశెట్టివెంకట కృష్ణారావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండలటిఆర్ఎస్ నాయకులు వంకాయల పాటి లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య,మండల సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, ఆలస్యం రవి, తోటకూరి వెంకట నరసయ్య,మండల బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులుఅంబటి వెంకటి, తోటకూరి చిన్న ,అంబటి సత్యనారాయణ, వంకాయలపాటి శివ, సిపిఎం నాయకులు రౌతు అప్పారావు, అంబటి లచ్చయ్య ,కందర బోయిన కొండలరావు, గ్రామ పెద్దలు కొమ్మినేని వెంకటేశ్వరరావు, కందిమల్ల పుల్లయ్య ,కేమా వెంకటేశ్వర్లు, అయినాల నాగేశ్వరరావు, కన్నీటి లెనిన్, రొయ్యల వెంకట నరసయ్య ,జల్లా కోటేశ్వరరావు, ఉల్లి కృష్ణమాచార్యులు, పురోహితుడు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రితదితరులు హాజరయ్యారు.



## అర్హుడికి అందని ఇందిరమ్మ ఇల్లు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన ఎస్టీ ఎరుకుల వర్గానికి చెందిన మొగిలి నాగేశ్వరరావు జీవనోపాధి కోసం చిన్న స్థాయి వ్యవసాయం చేస్తూ భార్య, కుమారుడు, కుమార్తెతో గుడిసెలో నివసిస్తున్నారు. తాజా వర్షాల కారణంగా ఆయన పూరి గుడిసె పూర్తిగా కూలిపోయింది. మట్టి గోడలు నేలమట్టమైపోవడంతో కుటుంబం కష్టాల్లో పడింది. ఇల్లు కట్టిస్తామని పలుమార్లు అధికారులు డాక్యుమెంట్లు, వినతిపత్రాలు తీసుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోవడం ఆయనను తీవ్రంగా కృంగదీసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
16-09-2025


# ఐనవోలు శ్రీ ఎల్లమ్మతల్లి ఆలయం అభివృద్ధికి పర్శ సర్వేశ్వర రావు యాదవ్ సహకారం



**ఐనవోలు,సెప్టెంబర్15,టైమ్స్ఆఫ్ వార్త:** అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు దాత పర్శ సర్వేశ్వర్ రావు యాదవ్ దేవాలయ ఆవరణలో శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం నూతనంగా రూ.30 లక్షల రూపాయలతో నిర్మాణం చేయడం జరిగినది. సోమవారం సర్వేశ్వర రావు యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి దేవాల యమును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ....శ్రీ ఎల్లమ్మ దేవాలయానికి చుట్టూ సుమారు రెండు లక్షల వ్యయంతో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు, అన్నదాన సత్రంపై అధునాతన సదుపాయాలతో కాటేజీ నిర్మాణం, త్రిశూల స్నానం చేయుటకు కోనేరు నిర్మాణంను చేపడతామని భక్తులు పర్శ సర్వేశ్వర్ రావు యాదవ్ కుటుంబ సభ్యులు సుముకత వ్యక్తం చేశారు. ఈ నిర్మాణాలకు దేవాదాయ ధర్మదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం వారిచే ప్లాన్స్, ఎస్టిమేట్స్ వేయిస్తామని దేవాలయ కార్యనిర్వణాధికారి కందుల సుధాకర్, చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాపక్షం విజయవంతం చేయాలి

**డాక్టర్ వన్నాల వెంకటరమణ**



**వరంగల్,సెప్టెంబర్17,టైమ్స్ ఆఫ్ వార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. జాతీయ పార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖిలా వరంగల్ మండలంలో మండల అధ్యక్షులు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కో కన్వీనర్ సంగీత్, కర్నె రవీందర్, మండలం సేవ పక్ష కన్వీనర్ చంద్ర మోహన్ సమక్షంలో మండల పరిధిలో సేవా పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరయ్యారు. అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు తలపెట్టిన సేవాపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో చేయవల్సిన కొన్ని కార్యక్రమాలు మహిళా మోర్చా తరుపున చిత్రా లేఖణం,స్వతంత్ర సమరయోధులు, పద్మశ్రీ అవార్డు గ్రహీతలను సన్మానించుకోవడం, మండల స్థాయి లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాలని, దివ్యంగులను సన్మానించుకొనుట, దీన దయాల్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి ఇంట్లో మొక్క నాటడం ద్వారా ఈ 15 రోజులు సేవాపక్షం కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ ఆదేశించడంతో మండల నేతలు చెయ్య వల్సిన కార్యక్రమాలను డాక్టర్ వన్నాల వెంకట రమణ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, కందిమల్ల మహేష్, సిద్ధం నరేష్, మోహన చారి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)..



2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించ దం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే సమాస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

సెప్టెంబరు15 ఆదిలాబాద్ జిల్లా నాలు ములల నుండీ ప్రజా వాణి లో ఇచ్చిన దారకాసులను పరిసిలించి తక్షణమే సమాస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి ష అన్నారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వీకరించారు. ఈ సందర్భంగా 105 దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన వివిధ సమస్యల పై దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కరనికి సత్వర చర్యలు

**ఉట్నూర్ ఐటిడిఎ పివో ఖుష్బూ గుప్తా**




**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కరనికి సత్వర చర్యలు తిసుకోవలని ఉట్నూర్ ఐటిడిఎ పివో ఖుష్బూ గుప్తా అన్నారు.సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ మండలం మావలా గ్రామానికి చెందిన గోదావరి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పిం చారు. జైనూర్ మండలం భూసిమెట గ్రామానికి గ్రామస్తులు చెందిన తమ గ్రామానికి సి సి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సోనాల మండలం మహదుగూడ గ్రామానికి చెందిన రాము తనకు సోలార్ ఇపించమని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఉట్నూర్ మండలం చప్రాల గ్రామానికి చెందిన తమ గ్రామానికి అంగన్వాడీ సెంటర్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీలు నెరవేర్చాలి : సిఐటియు డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి/భిక్కనూర్**



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సోమవారం మంత్రుల ఇళ్ల ఎదుట ధర్నాలు చేపట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18 వేలుగా ఇవ్వాలి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2024 జూలై 1 నుండి అమలు చేయాలి, పెండింగ్ ఏరియర్స్, బకాయిలు వెంటనే చెల్లించాలి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాచ్యుటీ చెల్లించాలి, రిటైర్డ్ ఉద్యోగులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు సమానంగా వేతనాలు, ఇంక్రిమెంట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిట్లపంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లు కోల్పోయిన బాధితకుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిట్లపంపిణీ చేశారు. బిక్కనూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద బాధితకుటుంబాలకు తాసిల్దార్ సునీతా దేవి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు రాజన్న, రామేశ్వర్ రెడ్డి, రఘు, డాక్టర్, దేవేందర్,౯ండ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


# కామారెడ్డి జిల్లాలో జాబ్ మేళా

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

నిరుద్యోగ యువతీ-యువకుల కోసం కామారెడ్డి కలెక్టరేట్లో లిలిజాబ్ మేళాలిలి సెప్టెంబర్ 17న నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రజనికిరణ్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ భవనం మొదటి అంతస్తు, రూమ్ నెం.121లో ఇంటర్వ్యూలు జరుగుతాయి. హైదరాబాద్లోని హెటెరో కంపెనీ వివిధ కేటగిరీల్లో ఉద్యోగాలను భర్తీ చేయనుంది. 18-25 ఏళ్ల లోపు ఉన్న నిరుద్యోగులు అర్హులు. బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, ఫోటోలు తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9059888389, 7671974009ను సంప్రదించవచ్చు.

# రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



భారీ వర్షాల కారణంగా దాసణమ్మకుంట కట్ట రోడ్ ధ్వంసమై గిద్ద హరిజనవాడకు రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో ప్రజలు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై బాధిత గ్రామ స్థులు, సామాజిక కార్యకర్తలు కలెక్టర్కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఏర్పడిన సమస్యను పరిష్కరిం చాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రకృతి విపత్తులకు నిరోధక చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఫీజు బకాయిలను విడుదల చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కళాశాలల బంద్కు మద్దతు తెలుపుతూ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, కళాశాలలు జీతాలు, రెంట్లు ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడానికీ ఆటంకం ఏర్పడిందని తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జిల్లాకు రావాల్సిన లిలి70 కోట్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 3,500 కోట్ల రూపాయలులిలి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. వెంటనే పెండింగులో ఉన్న మొత్తాన్ని విడుదల చేయకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యశ్వంత్, ఆర్బాస్ ఖాన్, పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, రాహుల్, మనోజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం డివిజన్లోనే కొనసాగించాలని టిడిపి డిమాండ్

**టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని**

చింతకాని మండలం పరిధిలోని నాగులవంచ, చింతకాని, కోడుమూరు, పందిళ్లపల్లి సబ్స్టేషన్ గ్రామాలను ఖమ్మం డివిజన్లోనే కొనసాగించాలని టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ను కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో చింతకాని మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివా సరావు, ఉపాధ్యక్షులు ననక రామారావు కలెక్టర్కు మెమోరాండం సమర్పించారు. ఈ గ్రామాల ను మధిర డివిజన్లో కలపడం వల్ల రైతులు, విద్యుత్ వినియోగదారులు 50 కి.మీ దూరం ప్రయాణించి పనులు చేయాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మధిరకు సరైన రవాణా సౌకర్యం లేనందున ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవని, ఖమ్మమే సమీప కేంద్రం కావడంతో యథావిధిగా ఖమ్మం డివిజన్లో కొనసాగించాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు.

# వక్ఫ్‌పై పాక్షిక స్టే

(మొదటి పేజీ తరువాయి)..

సవరిత చట్టంలోని సెక్షన్ 83 పరిధిలో పేర్కొన్న అంశాలు తేలేవరకూ వక్ఫ్ ఆస్తుల నిర్ధారణ సంబంధిత సెక్షన్ 3 సి పరిధిలోకి ఆస్తులు చేరడానికి వీల్లేదు. కోర్టులు , ట్రిబ్యునల్ పూర్తి స్థాయి నిర్ధారణ జరిగే వరకూ హై కోర్టు తుది ఆదేశాలు వెలువడే వరకూ మూడో వ్యక్తుల లేదా బృందాలు ఈ ఆస్తుల్లో జోక్యం చేసుకోవడానికి వీల్లేదు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066